# తనకు....

తను టిక్కెట్టు లేకుండా ప్రయాణాలు చేశాడు. దొంగతనాలు చేశాడు. కాపీలు కొట్టి పరీక్షలు ప్యాసయ్యాడు. అబద్ధాలు ఆడాడు. త్రాగి వ్యభిచారం చేశాడు. ఇదీ అదీ అనేమిటి! తను చెయ్యని చెడ్డపనేమిటి? నువ్వు తప్పు చేస్తున్నావని అంతరాత్మ గోలపెట్టినప్పుడల్లా దాని గొంతును నొక్కేస్తూ వచ్చాడు.

తన యవ్వన జీవితపు విలువైన ఘడియలు సక్రమంగా, మామూలు ఫణితిలో గడిచిపోలేదు. అవి ఎగుడుదిగుడుగా, వంచనలతో, ఒక పెద్ద జూదంలోలాగా గడిచిపోయాయి. జూదం! జూదం మూలానేకదూ తను తన సర్వస్వాన్నీ, తన భార్య ఆస్తిపాస్తుల్నీ ధ్వంసం చేయటమే గాక, త్రాగి వచ్చి దాన్ని నానాహింసా పెట్టింది?

చిత్రం! అంత చేసినా తనభార్య తనను పల్లెత్తు మాట అనలేదు. అది సహించలేనంతగా తను బాధ పెట్టగా ఒకే ఒకసారి తను నూతిలోపడి చనిపోతానన్నది. తను దానిమాటను వీసపెత్తూ లక్ష్యపెట్టక దాన్ని అతినీచంగా చూశాడు.

ఫలితం! అది నిజంగా అన్నంతపనీ చేసింది నిరాశగా. అంత అంతరాత్మగల యోగ్యురాలినీ, అంత శాంతిసహనాలను పుట్టినిల్లయిన మనిషినీ తను నిజంగా అంత దేశద్రిమ్మరితనంలోను, వ్యభిచార జీవితంలోను, ఎక్కడా చూడలేదు. తను ఒక్కసారిగా పేరుపెట్టి పిలిస్తే చాలు—దాని పంచప్రాణాలు, జీవం ఒక్కసారిగా కళ్ళలో కనిపించి మెరిసేవి. దాని ముఖం అదోవిధమైన కాంతితో వెలిగేది. తన భార్యకు తను చక్కదనం లేదంటూ వచ్చాడు. దానికి శారీరకమైన చక్కదనం లేకపోవటం దాని తప్పా?

అందమూ సుగుణాలూ శారీరకమైన చక్కదనం గల ఆడవాళ్ళే కావాలంటే మరి అలాంటి చక్కదనంలేని ఆడవాళ్ళను పెళ్ళాడేదెవరు? నవ్వుతూ నవ్వుతూ తనకోసం ప్రాణాల్ని అర్పించేదిగా ఎప్పుడూ ఉండేది తనభార్య! పిచ్చిది!

## కష్టం కావాలి! వేదన కావాలి! కన్నీరు కావాలి!

★

తనభార్య చనిపోవటంతో తనకళ్ళు ఒక్కసారిగా తెరవబడ్డాయా? తనపాపం ఒక్కసారిగా బద్దలైందా? తను తన గతజీవితాన్ని తిరగ త్రిప్పి చూసుకుంటే ఏం మిగిలింది? ఇల్లూ, ఒళ్ళూ గుల్లయిపోయాయి! భార్య చనిపోయింది, తను దుర్వ్యసనాలలో పడి పెళ్ళిచేయని ఫలితంగా తన చెల్లెలు చెడిపోయింది. తను తన తల్లితండ్రుల్ని సేవచేసి సంతోషపెట్టలేదు సరికదా, ఇరవై ఏళ్ళు వచ్చిన తరువాతకూడా తనకాళ్ళమీద తను నిలబడక డబ్బుకోసం వాళ్ళని నానాహింస పెట్టి చిత్రవధ చేసినట్లు చేశాడు. జీవితమంటే ఇదేనా?

తనకంటే పశువే అనేకవిధాల నయం కాదా? పశువు కనీసం బాధను మూగగా సహించగలదేమో! తను తనకు బాధేమీ లేకపోయినా చాలా గందరగోళం చేయలేదా! తనకు తన్నే క్షమించుకోలేదు— లోకం క్షమ సంగతి అటా ఉట్టే పెడితే! తను తెలీక చేస్తే కదా! చేతినిండా పనిఉన్నవాడు తనకు తాను అదృష్టవంతుడూ, ఇతరులకు ఆదర్శపురుషుడూ (వాడు అభిలషించిన పనీ, అభిరుచి ఉన్నపనైతే మరీ మంచిది) అన్నవిషయం తనకు తెలీక—తనంత సోమరిగా సంచరించింది!

ధైర్యంతోను, శాంతిసహనాలతోను, సత్యంతోను కూడిన ఆత్మ ఒక్కటే ప్రపంచంలో నిత్యమైంది అని తనకు తెలీదా! మరి, ఒకవిషయం


• పులిపాక జగన్నాధరావు •

# 10 కారణాలు: నెంబర్ టెన్ ముందడుగుకు

1. అందులో వాడబడింది అత్యుత్తమమైన వర్జీనియాపుగాకు.
2. అది మంచి పనితనంగలవారిచే బ్లెండు చేయబడింది.
3. అది నిర్దుష్టంగా ప్యాకు చేయబడి వుంది.
4. అది శ్రేష్ఠ రకపు కాగితంలో చుట్టబడి వుంది.
5. అది వినిర్మలారోగ్య పరిస్థితుల్లో తయారు చేయబడి వుంది.
6. అది మీ కంఠనాళానికి ఏమాత్రం హాని చెయ్యదు.
7. లక్షలాది ప్రజలు వుపయోగించి తృప్తిపొందిన అనుభవంతో అది ఖ్యాతిగాంచి వుంది.
8. అది విఖ్యాతమైన కారల్ టన్ కంపెనీవారిచే తయారు చేయబడివుంది.
9. అది వెలకు అనుగుణమైన అనూనశ్రేష్ఠతగలది.

ఒక్క మాటలో, నెంబర్ టెన్ ముందడుగుకు కారణం ఏమంటే—

10. ఆజాతి సిగరెట్లలో అది నిరుపమానమైంది.




నెంబర్ టెన్ వర్జీనియా

తెలుసుకోవటం వేరు, ఆచరణలో పెట్టటం వేరు కాదా! తన దుర్వ్యసనాలకు తన భార్య నిండు ప్రాణాల్ని బలికొన్న తనకు మనశ్శాంతి ఎలా ఉండగలదు?

తన్నెందో శక్తి రాహువులాగా పొదవిపట్టుకొని తన్నిలా ప్రవర్తింప ప్రేరేపించిందా! లేకపోతే తనింత నిర్దయగాను, నీచంగాను ఎలా ప్రవర్తించాడు? చిత్రం! సాధారణంగా తన ఈ కాలపు యువకులకు శ్రోతగా పుట్టిన పసిగుడ్డుమీదున్న ప్రేమ, ముసలి తల్లిదండ్రులమీద ఉండటం తను చూడలేదు.

కాని తనకు తన తల్లిదండ్రులమీదా ప్రేమ కలగలేదు. తనకు ఇరవై రెండేళ్ళప్పుడు తన భార్యకు పుట్టిపోయిన పసిగుడ్డుమీదా అప్పుడు ప్రేమ కలగలేదు. తన యవ్వనజీవితంలో తనకు ప్రేమ ఎప్పుడూ తనమీదా, తన త్రాగుడికీ, వ్యభిచారానికీ కావాల్సిన డబ్బు మీదాను!

తనభార్య చనిపోయిన రోజు తన కిప్పటికీ కళ్ళకు కట్టినట్లున్నది. చిత్రం ఏమిటంటే ఆ నాడే తనభార్య—తనతో కాపరం మరిక చేయలేదని భావించి ఉంటుంది అది—అగ్నిహోత్రంలాగా మండుతూన్న కళ్ళతో (చిత్రంగా, ఆ నాడు అదే పనిగా వాటివెంట నీరు కారుతూనే ఉంది) తనకు దాని మంగళసూత్రాల్ని ఇచ్చివేసింది. తను త్రాగి తూలుతూ ఇంటికి వచ్చాడు. తనభార్య మంగళసూత్రాల్ని ఎంత పవిత్రంగా చూసుకున్నదో, వాటిని జీవితంపై ఎంత విరక్తిచెంది వేదనతో తనకు ఇచ్చివేసిందో, దానికి బతుకుదామనే ఆశ అంతి తక్కువగా, నాటికి ఒక్క తూలుకూడా లేక పోవటానికి కారణమేమిటో ఆ నాడు తను గుర్తించటానికి వీసమెత్తూ ప్రయత్నించలేదు సరికదా, పైగా ఆ మంగళసూత్రాల్ని అమ్మి, ఆ డబ్బుతో త్రాగవచ్చని ఆనందించాడుకూడాను

తనభార్య చిన్నప్పటినుంచీ కష్టాల్లోనే పెరిగింది. దానితల్లి మతిస్థిమితం లేని మనిషి. మరి అలాంటి మనుష్యులతో ప్రవర్తించాల్సిన విధం గడ్డుగా ఎంతో ఓర్పూ, సహనం అవసరమై ఉంటుంది. ఆ పైన దరిద్రం! దారిద్ర్యంలో పుట్టి పెరిగిన మనిషి కావటంచేత తనభార్య ఆకలిబాధనుకూడా ఎరుగును! అది మంగళసూత్రాల్ని తన కిచ్చివేసిన తరువాత తన త్రాగుడికి డబ్బువచ్చినా వచ్చినట్టే అని నీచంగా ఆనందిస్తూఉండగా తనభార్య దాని పెద్దపెద్ద కళ్ళతో దీనంగా ఒక చూపు చూసింది.

ఆ చూపు! ఆ చూపు—అప్పుడు తన కేమీ మత్తుపెట్టి జ్ఞానంలోకి తీసుకురాలేకపోయినా, ఇప్పుడు తనను వెంటాడుతున్నది ఆ చూపు! ఆ చూపు తన కడుపును ఆవేదనతో దహింపచేస్తున్నది. అప్పుడది తలవంచుకున్నది. దాని కళ్ళలో కాంతీ, నీరూ జిగజిగా మెరిసినై. బంగారంలాగా! తనభార్యను తను నిజంగా బంగారంలాగానే చూసుకోవాల్సింది బదులు, దాని అరికాలు గోరు విలువచెయ్యని తను దాన్ని నీచంగా నిర్దాక్షిణ్యంగా కొట్టి, రక్తం వచ్చేటట్లు కొట్టి అధికారం చలాయించాడు.

ఎవరిచ్చిన అధికారమో! భార్యను కొట్టటానికీ, నానాహింస పెట్టటానికీ తనలాంటి చండాలులకు ప్రత్యేకమైన హక్కులు అవసరంలేదు. ఏదీ తనభార్య! దాని ప్రేమతో విప్పారే ముఖం ఏదీ? బూడిదవి పోయినదా! తన పాపిష్టి ప్రవర్తనకు బలి అయిందా!

ఎంత పాపిష్ఠివాడైతే అంత పుణ్యాత్ముడవు తాడన్నమాటకూడా తనపట్ల సత్యం కాలేమో! తను వెనుక ఎంత నీచుడో ఇప్పుడూ అంతే! తన భార్య తనతో కాపురం దీనంగా చేసుకున్నది ఒకే విషయం. అదేమిటంటే తంశమర్యాదని, ఆత్మగౌరవాన్ని కాపాడమని! తనను గురించి, తన ప్రవర్తనను గురించి లోకం చెడగా అనుకుంటే— అది తనభార్య చెవినిపడితే—తనభార్య అభిమానం సహించగలదా:

తను దాని ఆ స్త్రీధనాల్ని అంతా నాశనంచేసి, ఎవరో దూరపు బంధువు పిల్లాజల్లా లేగా దాని పెళ్ళికి ఓ ఏడాది క్రితం, కేవలం తను నాశనం చేయటంకోసమే అన్నట్లుగా—దానికి ఆయన ఆ స్త్రీయావత్తూ రాసి ఇచ్చాడు; త్రిను తన భార్యకు ఇంత తిండి, ఒంటికి బట్టాకూడా ఒక్కనాడూ పెట్టలేదు, ఇవ్వలేదు.

అది తనతో కాపరం చేసినన్నాళ్ళూ దానికి దినదినగండం. తన పాపిష్ఠిచేతుల దెబ్బలకు అది ఒక్కనాడైనా పరుషంగా మాట్లాడిందా! అది మనసులోకూడా ఒక్కనాడూ తన ప్రవర్తనను అసహ్యించుకున్నట్లు కనబడదు, అది కేవలం సహనానికి పుట్టినిల్లు!

అది దేవత! దానికి దేవుడిమీద నమ్మకం ఉంది. తనను అది నిజానికి దేవుడిలాగానే చూసింది. అది వాస్తవానికి అంత మాట్లాడే స్వభావం కలది కాదు. ఒకచిన్న చూపుతో అది తన ప్రేమనంతా తనకు వ్యక్తం చేసేది...

తనభార్య తన ప్రవర్తనకు నిరసనను ఇలా అది చనిపోవటం ద్వారా వ్యక్తం చేయటం, అది కన్న సంతానం జీవించివుంటే తప్పక ఆపి ఉండేది. కాని ఏం లాభం! అప్పుడు దాని కష్టాలు ఎప్పుడు గట్టెక్కినా! తనకు ఈ హృదయపరివర్తన ఈ జన్మకి వచ్చేది కాదేమో! అప్పుడు అదీ; దాని బిడ్డా—పెంపుడు బాధ్యత అంతా దానిదేగా! ఎన్నికష్టాలు పడేవారో! ఈ నాటికైనా దానికి విముక్తి వచ్చింది.

★

ఇప్పుడు తనభార్య పోయి ఓ ఏడాదవుతుంది. తనభార్య మూడేళ్ల క్రితం దానికి సంతానం పోయినప్పుడు ఎంతో విచారించింది. కాని అది దాని బాగుకే వచ్చింది. లేకపోతే అది ఆ బిడ్డకళ్ళకు కనిపిస్తున్నంతవరకు ఎన్ని కష్టాలనైనా మూగగా సహించేది. దానికని భూమాతలాంటి దాని ఓర్పు ఎన్ని అగ్నిపరీక్షలకు గురిఅయ్యేదో! అది నిజంగా ఆ కష్టాలనుంచి విముక్తి పొందింది...

తనఇంటికి వచ్చినమనిషికికూడా తను ఆప్యాయంగాను ప్రేమగాను ఆతిథ్యమియ్యలేదు. రెండు చేతులతో ఆపేక్షగా ఒక్క పరాయిమనిషికి కూడా తను స్వాగతం ఇవ్వలేదు. భోజనం పెట్టలేదు.

వెనుక తను ఎంతో విజృంభించి తల్లిదండ్రుల కష్టాల్ని అవగింజంత లక్ష్యపెట్టక వాళ్లని నానా హింస పెట్టాడు. వాళ్ళ పెంపుడుకూ, ప్రేమకూ తను ప్రతిఫలాన్ని సేవద్వారా ముట్టచెప్పాలని తలచలేదు.

తను తన స్నేహితుల్ని—అప్పుడు-ఒకటి అన్నాడు. నాలుగుపడ్డాడు. తను చేయ్యాల్సిన ముఖ్యమైన పనుల్ని నిర్లక్ష్యంగా వదిలివేసి బద్ధకంగా కాలాన్ని త్రాగుడులోను, వ్యభిచారంలోను గడిపివేశాడు. జీవితంలో తనకెవ్వరు ముఖ్యులో, ఏ పరిస్థితుల్లో ఎల్లా ప్రవర్తించాలో తను తెలుసుకుందామని ప్రయత్నమైనా చెయ్యలేదు.

తను తాళాలు బద్దలు కొట్టి, పెట్టెలు తీసి ఇంట్లోంచి బంగారపు నగలు ఎత్తుకుపోయాడు. చిన్నప్పుడే. తనతండ్రి కష్టార్జితం! ఆయనకెంత కష్టంగా ఉంటుందో తను తలచనైనా లేదు. తన తండ్రి అడ్డంవస్తే ఆయన్ని చావబాదేవాడు. తను చేసిన చెడ్డపనులకు ఒక పరిమితి ఉన్నదా! తను ఎన్నో పోట్లాటలు-అనేకరకమైనవి- ఇంటిమీదికి తీసుకువచ్చాడు.

తలుచుకున్న కొద్దీ కంపరం వేస్తుంది! జాతకం అన్నది నిజంగా ఉంటుందేమో! లేకపోతే తను అంతా తెలిసి అంత నీచంగా ప్రవర్తించాడు?

★

ఇక్కడ ఈ ప్రదేశం ఎంత ప్రశాంతంగా ఉంది! తను తన తండ్రి రక్తస్పర్శను ఎంత కాదన్నా—అజ్ఞానంలో—ఎంత ద్వేషించినా, ఆయన కొడుకు కావటంవల్లనే వచ్చింది ఈ వీణమీద అభిరుచి తనకు. వీణ మీటటంలో ఇప్పుడు తను తన చుట్టూ ఉన్న సమస్త ప్రకృతినీ మరుస్తాడు మనశ్శాంతితో. తను నాగస్వరం వాయిస్తే తన చుట్టూ నాగులన్నీ చేరుతై. ఈ అరణ్యంలో ఇంత ప్రశాంతమైన, నిర్మలమైన ప్రదేశంలో, ఈ కుటీరాన్ని నిర్మించుకుని ఇంత మనశ్శాంతిని పొందటానికి తను అర్హుడేనా!

ఉదయం నీటికోసం నదికి పోయినప్పుడు తన ముఖం తనకెంతో వైరాగ్యంగా కనిపించింది. అప్పుడు ఆ స్వర్ణమాల నదీ ఛాయ ఎంతో నిశ్చలంగా ఉంది. తనపాప, తన ప్రతిబింబం చాలా చక్కగా కనిపించింది. కాని ఆ తరువాత ఉన్నట్టుండి, చప్పున నదీఛాయలో మార్పు వచ్చింది. పూర్వం ఉన్న ఆ ప్రశాంతత లేదు.

వెల్లువలా పారింది. తను ఇక్కడికి రాకపూర్వం...తను ఇక్కడికి రాకపూర్వం ఈ సూర్యుడు, నక్షత్రాలు, చందమామ తనకు ఒక్కనాడూ కనిపించలేదు చిత్రంగా! కనిపించలేదంటే ఇవి ఉన్నాయనీ, తన చెడ్డ ప్రవర్తనను చూస్తున్నాయనీ జ్ఞానం తనకు కలగలేదు ఒక్కనాడూ, తను ఇక్కడికి రాకపూర్వం.

తను ఇక్కడికి వచ్చిన క్రిందటిరోజునే తనను ఎంతో ప్రేమించి ఆరాధించిన కమల చనిపోయింది. కమల చెడిపోయిన భోగం మనిషి ఐనా తనను అంతగా ప్రేమించటం అంత విడ్డూరం ఈ ప్రపంచంలో మరేది ఉండబోదు. చిత్రంగా తనను ప్రేమించిన మనిషి తన ఈ జీవితానికి—తన భార్యను మినహాయిస్తే-కమల ఒక్కతే ఉంది!

తనలో ఏం చూసి ప్రేమించిందో అది ఆ మనిషికే తెలియాలి! తనను సేవచేస్తేనే గానికి ముక్తి అని అది పదేపదే అని తనను కడుపులో పెట్టుకు కాపాడింది-తను తనభార్యనుగురించి పశ్చాత్తాపపడి పిచ్చివాడై తిరిగిననాటినుంచీ అసలు కనులలో గాని చక్కదనం చూసే దానిఇంటికి తను తరుచు వెళ్లుతూవచ్చాడు.

తన యవ్వనజీవితంలో కాని ఆ మనిషిలో ఇంత ఆత్మ ఉంటుందనీ, తనకోసం ఇంటినీ, కుటుంబాన్ని వదిలి తనను తీసుకుని దూరదేశానికి పోయి ఉండగలదనీ తను కలనైనా తలచలేదు.

అసలా మనిషిలో తనమీద తనకే లేని నమ్మకం అంతగా ఉండటం ఎంతో చిత్రమైన విషయం! చిట్టచివరిరోజున అది తనవొడిలోనే తల పెట్టుకుని చనిపోయింది. ఆ నాడు తనకు నిజంగానే తన జీవితంమీద చెప్పలేని అసహ్యం, వైరాగ్యం కలిగింది. కమల నవ్వుతూ అన్నది దాని చేతులు వాలిపోతూ ఉండగానూ, కళ్ళ కాంతులు క్షీణించిపోతూ ఉండగానూ— 'మీకు ఇప్పటికీ కన్నీరు రాదు కదా' అని 'ఊహూ' అన్నాడు తను పాపిష్టిగా నవ్వుతూ. కమల కప్పుడు ముప్ఫయ్యేళ్ళయినా లేవు.

అది తన చేతిని అదే పనిగా దాని హృదయానికీ, చెంపలకూ, పెదవులకూ వొత్తుకుని 'నాకు వచ్చే జన్మాన కళ్యాణం జరగాలనీ, మీరే నా భర్త గావాలని నన్ను దీవించండి' అన్నది నవ్వాలని విశ్వప్రయత్నం చేసి, కాని దాని కళ్ళవెంట బొటబొటా కన్నీరు కారింది. తను దాని చక్కని తలను నిమిరాడు. నిజంగా దాని చక్కదనం ఎంత అందంగా, దాని ఆత్మ ఔన్నత్యాన్ని కనబరుస్తూ ఉంది ఆ నాడు!

అందాన్నీ, ఆనందాన్నీ, అమరత్వాన్నీ— వీటిన్నీ, వీటి అతీత్వాన్నీ మాలగా గ్రుచ్చి అది తన కంఠంలో వేసింది ఆ ఉదయమే. ఆ సాయంత్రానికల్లా, సూర్యాస్తమయం తోపాటుగా అదీ అస్తమించింది. అది చిట్టచివరకు నవ్వుతూ అన్నది ఒకటే మాట :— 'నీదెంత రాతిగుండె' అన్నదే ఆ మాట.

తనకా నాటినుంచీ ఎవ్వరూ లేరు. తను ఏకాకి ఏమిటో ఈ జీవితం! తనలాంటి పాపిష్టివాడు కష్టమంటే ఏమిటో తెలీకుండా ఇలా బ్రతకడమేమిటి?

అమాయకులు, మంచివారు, పుణ్యాత్ములు ఐన తన తల్లిదండ్రులూ, భార్యా చివరికి కమలా, బ్రతికి ఉన్నంతవరకూ తనమూలాన అష్టకష్టాలుపడి చిన్న ఈడులోనే పోవటమేమిటి? 'నీదెంత రాతి గుండె' అన్నది కమల. అవును, వాళ్ళందరూ ఒకరివెంట ఒకరు చనిపోయినప్పుడు తనకళ్ళవెంట ఒక్క నీటిచుక్కకూడా రాలేదు. చిత్రం!

తనకు సహజంగా కన్నీళ్ళు రావు. తనది రాతిగుండె నిజంగానే! తనెంత గందరగోళం చేశాడు పూర్వం. కమల చనిపోయిననాటినుంచీ తన జీవితాశయం, అభిలాషా, అభిమతం ఒక్కటే! అదేమిటంటే తను తన కష్టపురోజుల్ని చూసి చనిపోవాలి అని!

'మానవసేవే మాధవసేవ కాని అది మీలాంటి వాళ్ళవల్ల కాదు అలా సేవచేసేవాళ్ళ దారికి అడ్డం రాకుండా ఉండటమే మీలాంటివాళ్ళు చేయగల ఉత్తమమైన సేవ, మీకేదీ చాత కాదు. చివరకి నాలాంటి స్వల్పప్రాణిని మెప్పించటం కూడా' అన్నది కమల, ఆ నాడే తనచేతిని అదే పనిగా ముద్దుపెట్టుకుంటూ వెక్కిరింతగా. నిజం! కమల అన్నమాటలు అక్షరాలా నిజం! ఇది తనిక్కడికి రాకపూర్వపు వృత్తాంతం.

ఈ ఇప్పటి వీణె తన కమలదే! తన తండ్రి రక్తస్పర్శ్యమూలాన తనకు ఉన్న సంగీతజ్ఞానాన్ని కమల మెచ్చుకుని తనకీ వీణె అది గురువై నేర్పింది. అదెంత చక్కగా పాడగలదు! చుట్టూ ఉన్న గాలే నిశ్చలంగా నిశ్శబ్దంగా అయ్యేది, అది పాడుతుంటే. 'మీ భార్య చనిపోయిన తరువాత పిచ్చివారై తిరిగారు మీరు. నేను చనిపోయిన తరువాత స్వర్ణమాలనదీ పాయదగ్గర ఆ అరణ్యంలో కుటీరాన్ని నిర్మించుకోండి.

కాని నా వీణమాత్రం మీ దగ్గరే ఉంచాలి. నా ఈ ధనాన్నంతా ఈ పల్లెలోని బీదసాదలకు పంచివెయ్యండి, సరేనా' అన్నది కమల ఎగతాళిగా నవ్వుతూ, అది చనిపోయిననాటికి ఓ రెండు రోజుల క్రితం. చావు సంగతి అలా ముందుగానే తెలుస్తుంది కాబోలు మనుష్యులకు!

తను ఇక్కడికి చెప్పినట్లు వీణతో వచ్చాడు. ఇప్పుడు తన వాద్యం తనకే ఎంతో మధురంగాను తృప్తికరంగాను ఉంది. వినటానికి కమలే ఉంటేనా! ఆనందంతో నృత్యం చేసిచేసి అలిసిపోయి తన కంఠాన్ని రెండు చేతులతో గట్టిగా కౌగలించుకుని ఉండును! ఈ నాగుపాముకంటే మిన్నగా ఎన్నో అనుకోని నాదాలు, ఎంతో అర్ధానిస్తూ ధ్వనిస్తున్నాయి ఇప్పుడు తన వీణమీద.

ఎన్ని నాదాలు! ఎన్ని నాగుపాములు తన చుట్టూ నృత్యం చేస్తాయో అన్ని నాదాలు! కమల నాగుపాములతో ఆట ఆడేది. కమలచేతి రేఖ ఉంది. తనకు కమలే నాగుపాములులా నృత్యం

చేస్తే-కమల విరగబడి నవ్వింది. మొట్టమొదట తను నాగుపాములను చూసి భయపడినప్పుడు— ఆనందించటం, తన్మయత చెందడం నేర్పింది.

కమల నాగస్వరం వాయిస్తే నాగులన్నీ నృత్యం చేసిచేసి అలసి నిద్రపోయేవి. కమలకు ఆ గుండె జబ్బు మొదటినుంచీ ఉన్నదట. ఊరికే నాలుగుసార్లు గట్టిగా దగ్గి రక్తం కక్కి ప్రాణాల్ని విడిచింది కమల!

'తనకళ్ళఎదుటే ఈ చుట్టూ ఉన్న చెట్లు మొన్నమొన్ననే ఆకులు రాల్చినై. అప్పుడే ఆకుల్ని చిగురుస్తున్నై. తను తన పాపిష్టితనాన్ని అలా రాల్చి ఎంతకాలమైంది? తనలో పవిత్రత ఇప్పటికే ఏమైనా చిగిర్చిందా, లేదా? దీనికేమిటి కారణం? తనసలు బలహీనమైన మనుష్యప్రకృతికి చెందినవాడు కాదు. తనకు చావును చూస్తే అసలు విచారమే లేదు. దానికని తను ఈ ఒంటరితనానికి ఏమాత్రమూ భయపడడు. తను ఇంత జీవితంలోను ఒక్క మనిషికి తృప్తిగా సేవచేయలేదే అని తనకు నిజంగా ఎంతో విచారంగాను, ఆవేదనగాను ఉంది...

తనకు తన కష్టపురోజుల్ని చూడాలని ఇంతగా కోరుతున్నదేమిటి? చిట్టచివరికి తన ఈ కోరిక తీరకుండానే తను మరణించడు కద! ఏమో, మరి తన కంఠాన్ని అంత ఆపేక్షతో చుట్టుకునే ఆ నాగుపామును చూస్తే తనకే సంశయం కలుగుతుంది. దానికి తనెంతసేపు వీణె వాయించినా తృప్తే లేదు. దానికి ఆకలిదప్పులే లేవు దానికని తనకూ లేవని తెలుస్తుంది.

తను తన కన్నీరు, కష్టం, వేదనా చూడకుండా చనిపోరాదు. ఈ సంకల్పం నెరవేరితే, తను తృప్తిగా తనతల్లిదండ్రులకోసం, తనభార్యకోసం, కమలకోసం ఆవేదనతో ఓ కన్నీటి చుక్క రాలిస్తే వాళ్ళ ఆత్మలు నిజంగా ఆనందించినై. తన చేతిలోనూ రేఖ ఉందా! ఏమో, కమల తనకట్లా ఎన్నడూ చెప్పలేదే?

★

చివరకి తను...అనుకున్నంతా అయింది. అరుణోదయంనుంచీ-ఇవ్వాళ-సూర్యాస్తమయంవరకూ తనకు వేదనే! ఉదయంనుంచీ తను వీణె వాయిస్తూనే ఉన్నాడు ఆకలిదప్పులు లేకుండా. నాగులన్నీ నాట్యం చేసిచేసి, అలిసి సొమ్మసిల్లి పోయినై—ఆ పెద్దనాగుపాము తప్ప.

అది ఇప్పటివరకూ తన నాదంలోని వింతవింత స్వరాలకు తగినట్లుగా నాట్యంచేసింది. ఇప్పుడే తను బడలికతో దాని అభిప్రాయానికి విరుద్ధంగా వీణె వాయించటాన్ని కట్టిపెట్టాడు..తను... ఇంకా వీణె 'మీటాలనే...దాని అభిప్రాయాన్ని లక్ష్యపెట్టనందుకే అది కోపంగా తన చేతిని కాటు వేసిందా? తను దానితో చాలా ఆటలు ఆడాడు, పాటలు పాడాడు.

కాని ఇంతకు మించి తను ఆ నాగుపామును గురించి తలచలేదు. చెనుగా అసలు తలచలేదు. అది తనను కాటు వేయటానికి తీసుకున్న కారణం కాక మరేదైనా కావచ్చు...తనసలు అది కాటువేసినప్పుడు తన్మయంలో ఉన్నాడు. అది తన కంఠాన్ని చుట్టుకున్నది.

తనే దాని తలను గట్టిగా తన రొమ్ముకు చేతులకు అదుముకొని ఉండవచ్చును. ఏమో, తనకంతగా ఏదీ గుర్తురావటం లేదు ఏదేమైనా, తను ఎట్లాగూ బ్రతకడు. తనిప్పుడు..నిజంగానే... విచారంతో మరణిస్తున్నాడు. తను తన కష్టపు రోజుల్ని చూసి చనిపోవటంలేదు. తను, తన బ్రతుకునూ, జీవితాన్ని రెండువైపుల చూడకుండానే నిజంగా...సుఖాన్నీ దుఃఖాన్నీ, రెండింటినీ...అనుభవించకుండానే పోతున్నాడే! ఈ తలంపు...తననింతగా బాధిస్తున్నదేమిటి? ఏదీ, తనింతవరకు కష్టాన్ని అనుభవించిం దెప్పుడు? వేదనతో తనకంటినుంచి ఓ చుక్కనీరు వచ్చిం దెప్పుడు? తనకు నిజంగానే...కన్నీరు కావాలి, వేదన కావాలి, తను తన కష్టపురోజుల్ని చూసి పోవాలనే కోరిక ఫలించలేదే! "నీదెంత రాతి గుండె' అన్నది కమల నవ్వుతూ, ధైర్యంగా.

తన తల్లిదండ్రులు, తనభార్యా కూడా తనను గురించి ఇలాగే తలచి ఉంటారు. తనకళ్ళ వెంట ఒక్క కన్నీటిచుక్కకూడా, ఇంతవరకు రాలేదేమిటి? తనది నిజంగా పాపిష్టి జీవితం కాదా! తన తల్లిదండ్రులు, తనభార్యా, కమలా తనను గురించి అనుభవించినట్లు, కష్టాన్ని తను ఎవరిని గురించీ...అనుభవించలేదే! అనుభవించకుండానే చనిపోతున్నాడే! ఏవీ అవి! తనకు కష్టం... వేదనా...కన్నీరు కావాలి .. కావాలి!

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Mad..
and published by V. KALIDAS, at 12 Thambu Chetty Street, Madras
Editor: V. KALIDAS, Associate Editors . Andra Seshagiri Rao B.A. Nudda Viswanadham